అనధికార నిర్మాణాలు కూల్చివేత...

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : నగరంలో జోన్ 3 పరిధిలో గల 25 వ వార్డు గొల్లవీధి లో అనధికారికంగా 3వ అంతస్తు సగభాగం వేసిన భవనాన్ని తొలగించామని పట్టణ ప్రణాళిక జోన్ 3 అధికారులు తెలియజేశారు. 27 వ వార్డు, శ్రీనగర్ లో అనధికారికంగా వేసిన కాలమ్స్ ను తొలగించామని, కృష్ణకాలేజ్ రోడ్డు ఆక్రమణలు తొలగిస్తామని ముందుగా అందరికీ తెలియజేశామని ఏసీపీ కె వెంకటేశ్వరరావు తెలియజేశారు.

సెజ్,ఫార్మాసిటీ లో జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరపాలి : ఏఐటీయుసి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: సెజ్, జవహర్ లాల్ నెహ్రూ పార్మాసిటీ లో తరుచూ ప్రమాదాల కారణంగా అనేకమంది కార్మికులు మరణిస్తున్నారని, ఈ ప్రమాదాలపై సమగ్ర విచారణ జరపడంలో ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐటీయుసి జిల్లా నేత రాజాన ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన రిలీజ్ చేస్తూ.. ఫార్మాసిటీ, సెజ్ లో ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన భద్రత ప్రమాణాలు పాటించడంలో యాజమాన్యాలు కనీస చర్యలకు తీసుకుకోవడం లేదని ఆరోపించారు. ప్రమాదాలల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాలతో బేరసారాలు చేయడానికి అలవాటుపడిన యాజమాన్యాలు భద్రత ప్రమాణాలు పాటించడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఎఐటీయుసి జిల్లా నేత దొరబాబు ప్రశ్నించారు. సెజ్, ఫార్మా సిటీ లో ఉన్న కంపెనీల యాజమాన్యంతో ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కుమ్మక్కు కావడం వల్ల సకాలంలో భద్రత ప్రమాణాలపై తనిఖీలు చెప్పట్టలేదని ఆరోపించారు. తక్షణమే సెజ్, ఫార్మాసిటీలో కట్టుదిట్టమైన భద్రత ప్రమాణాలు కల్పించి, కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని దొరబాబు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

నయనానందంగా సింహగిరీశుని చక్రస్నానం

విశాలాంధ్ర-గోపాలపట్నం: సింహాద్రి నాధుని తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో గురువారం చక్రస్నాన ఘట్టం గంగాధర వద్ద అత్యంత వైభవంగా జరి గింది. ప్రకృతి వడి నుండి సహజ సిద్ధమైన జలధారగా ప్రవహిస్తున్న పవిత్ర గంగధారలో సింహాచలేశుని ప్రతినిధిగా చక్రపెరుమాళ్ వేడుక స్వీకరించారు. దేవాలయ స్థానాచార్యులు డాక్టర్ టిపి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, రమణమూర్తి,సారధ్యంలో అలంకారి కరి. సీతారామాచార్యులు, సింహగిరి, పవన్‌కుమార్ పరివారం చక్రపెరుమాళ్‌ని గంగధారలో స్నానమాచారింపజేశారు. పైన స్వామివారు గంగధారలో స్నానమాచరిస్తూ ఉంటే దిగువ ధారల్లో భక్తులు మునిగి పునీతులయ్యారు. అంతకు ముందు సింహాచలేశుని ఉత్సవమూరులు శ్రీ గోవిందరాజస్వామికి, ఉభయదేవేరులకు పంచామృతాభిషేకాలు జరిగాయి. కార్యమానికి దివంగత అనువంశిక ధర్మకర్త ఆనంద్ గజపతిరాజు సతీమణి సుధా గజపతి, ఏ.ఈ.ఓ వై.శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పేదవారికి ఉచిత వైద్యం జగన్ తోనే సాధ్యం

విశాలాంధ్ర-ఆనందపురం : మండలం వేములవలస సచివాలయంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కలెక్టర్ మల్లిఖార్జున రావు ముఖ్య అతిథిగా ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం కుటుంబ డాక్టర్ విధానం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమం ను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తండ్రి దివంగత రాజన్న ఆరోగ్య శ్రీ సృష్టి కర్త అయితే ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందించాలని ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం (ఫ్యామిలీ డాక్టర్ విధానం) సృష్టి కర్త జగనన్న అని మనిషి ప్రాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సరికొత్త ఉచిత వైద్యం అందిస్తూ ఆరోగ్య విధానానికి నాంది పలకడం అని జగనన్న విప్లవాత్మక ఉచిత ఆరోగ్య సేవలు ఇది ఆరంభం మాత్రమేనని దీని ముఖ్య ఉద్దేశం గ్రామా లలో లేవలేని రోగులు వద్దకు వైద్యులు వెళ్ళి వైద్య పరీక్షలు అందజేయడం తో పాటు ఆరోగ్య సూచనలు అందిస్తారని డబ్బు లేక కార్పొరేట్ హాస్పిటల్ వైద్యం చేయించుకోలేని పేదలకు ఇది సంజీవిని లాంటిది అని తెలిపారు. అనంతరం మండలం లో ఉన్న పలు సమస్యలను ముత్తంశెట్టి, కలెక్టర్ మల్లిఖార్జునకు తెలియజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ మల్లిఖార్జున రావు, ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ శైలజ, తాసిల్దార్ లోకవరపు రామారావు,ఎం పి డి ఓ అడప లవరాజు, ఇంచార్జ్ మహేష్, మండలం వైయస్సార్ సి పి అధ్యక్షులు బంక సత్యం, జడ్పీటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీలు పాండ్రింకి శ్రీను, బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ , మాజీ గ్రంథాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు, సర్పంచులు లెంక కోండమ్మ,కోన పైడిరాజు, సచివాలయ కన్వీనర్లు కోరాడ రాంబాబు ,కోన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయశాస్త్రం లో పరిశోధనలపై గీతం వర్క్‌షాప్

విశాలాంధ్ర-మధురవాద: గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో న్యాయశాస్త్రంలో పరిశోధనలపై ప్రత్యేక వర్క్‌షాప్‌ను గురువారం నిర్వహించారు. ఫుల్‌బ్రైట్ స్కాలర్, ఢిల్లీలోని జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం పరిశోధకురాలు ప్రొఫెసర్ మార్గరేట్ ఫిలిప్స్ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కలిగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో "రైట్ టూ యాక్సెస్ టూ జస్టిస్" అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. ప్రపంచం అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నా వివిధ దేశాలలో ఇప్పటికి తమకు జరిగిన అన్యాయాలను న్యాయస్థానాల దృష్టికి తీసుకు వెళ్ళాలన్న అవగాహన ప్రజలలో ముఖ్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల వారికి లేకపోవడం విచారకరమన్నారు. న్యాయ విద్యను అభ్యసించే యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి న్యాయ సహయ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చట్టాలలోని సున్నితమైన అంశాలపై న్యాయ విద్యార్థులు పరిశోధనలు జరపాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ ఆర్.అనితారావు మాట్లాడుతూ దేశంలోని భిన్న భౌగోళిక పరిస్థితులు కారణంగా, నిరక్షరాశ్యత, ఆర్థిక పరిస్థితుల వల్ల మారుమూల ప్రాంతాల ప్రజలు న్యాయస్థానాలకు వెళ్ళలేని పరిస్థితులలో ఉన్నారని పేర్కొన్నారు. స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ డైరక్టర్ ప్రొఫెసర్ బి.నళిని, రీసెర్చి విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ళకు రూ.5 లక్షలు ఇవ్వాలి
అఖిలపక్ష రాజకీయ పార్టీలు డిమాండ్

విశాలాంధ్ర-విశాఖ : జగనన్న కాలనీల ఇళ్ళ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, టిడ్కో లబ్ధిదారులకు వెంటనే ఇళ్ళను అప్పగించాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. విశాఖ పౌర గ్రంథాలయంలో గురు వారం సిపిఐ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు అధ్యక్షతన జగనన్న ఇళ్లు, టిడ్కో ఇళ్లపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ళ కోసం కేటా యించిన సెంటు భూమి ఒక కుటుంబం నివసించేందుకు ఏమాత్రం సరిపోదని అన్నారు. ప్రభుత్వం వాటా లక్షా 80 వేలు, లబ్ధిదారుడి వాటా 35 వేలు.. మొత్తం 2 లక్షల 15 వేలతో ఇళ్లను నిర్మించుకోవాలని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. ఇంటి నిర్మాణానికి కనీసం 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోలేక అమ్మేస్తున్నారని, వైసిపి కార్యకర్తలు వాటిని కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తయిన చోట్ల మిగతా పనులు పూర్తి చేసి, మౌలిక సదుపాయాలు కల్పించి, లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సబ్బవరం, పద్మనాభం మండ లాల్లో 2వేల ఎకరాలు కబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని తెలిపారు. సర్వే నెంబర్లతో సహా కబ్జాకు గురైన భూముల వివరాలను జిల్లా యంత్రాంగానికి ఇచ్చినా స్పందన లేదని విమర్శించారు. కొమ్మాదిలో పది ఎకరాల భూమిని కె. శ్రీనివాసరావు అనే వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని, ఆ విషయాన్ని కూడా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు సొంత ఇల్లు లేదని అన్నారు. నిర్మాణానికి కనీసం 60 గజాల స్థలం ఉండాలని, జగనన్న కాలనీలో ఇస్తున్న సెంటు భూమి సరిపోదని అన్నారు ఇళ్లను నిర్మిస్తే అప్పుల పాలవుతామని లబ్ధిదారులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో 156 ప్రాంతాల్లో 3.13 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం ఆ ఇళ్లకు పార్టీ రంగులు వేసిందని, ఆ డబ్బుతో మిగతా పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలన్న ఇంగిత జ్ఞానం లేకపోవడం దుర్మార్గమని అన్నారు. జగనన్న కాలనీల్లో పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకుందని విమర్శించారు. వైసీపీ నేతలు ముందే తక్కువ ధరకు రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇచ్చారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం పెద్దలకు దోచిపెడుతూ పేదలను విస్మరిస్తోందని విమర్శించారు. మధురవాడలో 300 ఎకరాలను అతి తక్కువ ధరకు అదానికి డేటా సెంటర్ పేరుతో కట్టబెట్టారని చెప్పారు. భౌగోళికంగా సున్నితమైన ముడసర్లోవ ప్రాంతాన్ని రిక్రియేషన్ జోన్ గా మార్చి దోచుకోవాలని చూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో దొంగ ఓట్ల ద్వారా అధికారంలోకి రావాలని వైసిపి ప్రభుత్వం భావిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్. సుధాకర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణం వ్యయం బాగా పెరిగిందని అన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి 2.15 లక్షలు ఏమాత్రం సరిపోదని అభిప్రాయపడ్డారు. లోక్‌సత్తా పార్టీ ప్రతినిధి వి.హరి గణేష్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణానికి కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్. భాస్కర్ మాట్లాడుతూ పేదలు ఇంటి నిర్మాణం కోసం ప్రయత్నించి అప్పుల పాలవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె రెహమాన్, కె సత్యనారాయణ, పి చంద్రశేఖర్, జి రాంబాబు, సి ఎన్ క్షేత్రపాల్, సిపిఎం నగర నాయకుడు ఎం కృష్ణారావు, అప్ నాయకులు ఎస్ రమేష్ ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు యు నాగరాజు, వై రాంబాబు, మహిళా సమాఖ్య నాయకులు ఎం డి బేగం, ఎ దేముడమ్మ, కె వనజాక్షి పలువురు లబ్ధిదారులు పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్భాగ్య పిల్లలకు వరం మిషన్ వాత్సల్య

విశాలాంధ్ర-అనంతగిరి: నిర్భాగ్య పిల్లల పాలిట వరం వంటిది మిషన్ వాత్సల్య పథకమని అల్లూరి సీతా రామరాజు జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్‌పీఎఫ్) కన్వీనర్ డాక్టర్ బాకా లవకుశ అన్నారు. మండలం లోని కొత్తూరు పంచాయితీ చీడి వలస అంగన్వాడి కేంద్రంలో గురువారం సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యాన ఇటీవల ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ, నిర్భాగ్య పిల్లలను ఆదు కోవడానికి,వారి భవిష్యత్‌కు ఈ పథకం ద్వారా ఆర్థిక మేలు ఎంతో మేలు జరగనుందని అన్నారు. ఈ పథకం కింద అర్హులైన వారికి ప్రతినెలా రూ.4 వేలు అందజేయనున్నారు. ఈ పథకంలో చేరాలనుకొనేవారు గ్రామీణ ప్రాంత వాసులకు వార్షికాదాయం 72 వేలు పట్టణ ప్రాంతల వాసులకు 96 వేలు మించరాదన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి దగ్గరరలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలతో పాటు ఐ సిడిఎస్ సిడిపిఐ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కె.లక్ష్మి పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా అక్కాచెల్లెమ్మ లకు కొండంత భరోసా : ముత్తంశెట్టి

విశాలాంధ్ర-భీమిలి : మండలం చిప్పాడ పంచాయతీలో ఘనంగా మండల 3వ విడత వైయస్సార్ ఆసరా ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి ముత్తంశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం 2022-2023 సం॥ సంబంధించిన 3వ విడత వైయస్సార్ ఆసరా భీమిలి మండలంలో 1156 స్వయం ఉపాధి సంఘాలకు గానూ 12,163 మంది లబ్ధిదారులకు 9కోట్ల 29 లక్షలు 896 రూ. చెక్కును లబ్దిదారులకు అంద జేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రెండు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 78,94 లక్షల మంది అక్క చెల్లెమ్మ లకు ఇప్పటికే 2 విడతల్లో 12,578 కోట్లు ఆర్థిక సాయాన్ని అందించారన్నారు. మూడో విడతగా 19,178 కోట్లు రూ అందించారని అందులో భాగంగా 4వ వార్డులో 2కోట్ల 58 లక్షలు ఇచ్చినట్టు చెప్పారు. జరిగిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యంగం లో పొందుపరిచిన మహిళా రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు మహిళా సాధికారత కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అందించి మాతృ మూర్తులకు బిడ్డగా ఆడపడుచులకు అన్నగా నిలిచారన్నారు. జగనన్న ప్రభుత్వం లో మహిళలే మహారాణులు అనే రీతిలో నూతన పాలన ఒరవడులు తీసుకు వచ్చారని ఇంటికి ఇల్లాలు దీపం ఆ దీపం అనే మహిళ ఇంటిల్లిపాదికి వెలుగులు నింపాలనే వైయస్సార్ ఆసరాని ప్రవేశపెట్టి 3 విడతలో కూడా అందించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండలం ముఖ్య నాయకులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్లు గృహసారథులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

డి ఫారం పట్టాలు రెవెన్యూ రికార్డులో చేర్చాలి
ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-పాడేరు: విజయవాడ లో, రెవెన్యూ శాఖ వారి సి.సి.ఎల్.ఎ ఆధ్వర్యంలో మంత్రి ధర్మాన క్రిష్ణ ప్రసాద్ అధ్యక్షతన అసైన్డ్ భూముల అన్యా క్రాంతమైన హక్కుల సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూలి గిరిజన ప్రాంతాల్లో డి - ఫారం పట్టాలు కలిగి రెవెన్యూ రికార్డులలో నమోదుకాబడకపోవడంతో గిరిజనులు, రైతు భరోసా పొందలేకపోతున్నారని,ఈ సమస్యను పరిష్కరించి రైతు భరోసా ఇప్పించవలసినదిగా మంత్రి ని కోరారు.

వైయస్సార్ ఆసరా పంపిణీ

విశాలాంధ్ర-మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 59 వ వార్డు ఎక్స్ సర్వీస్మెన్ కాలనీ, అంబేద్కర్ గ్రౌండ్ లో వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం బహిరంగ సభను గురువారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, సూక్ష్మ చిన్న తరహా అడ్వర్టైజ్మెంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రారంభించారు. స్థానిక వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ, సురేష్ వార్డు అధ్యక్షులు రావాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పాల్గొని మాట్లాడుతూ మన పశ్చిమ నియోజకవర్గం లో సుమారు 34 కోట్ల 45 లక్షల రూపాయలు పంపిణీ జరిగిందని తెలిపారు. డ్వాక్రా సంఘాల అక్కచెల్లెళ్ల సహాయంతో మీ ఆశీస్సులతో రాబోవు ఎన్నికలలో నేను అభ్యర్థిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో విజయ బావుటా ఎగరవేయాలి పేర్కొన్నారు జిల్లా పార్టీ అధ్యక్షులు లిపంచకర్ల రమేష్ బాబు పార్టీ పరిశీలకుల గతంలో జగనన్న ఇచ్చిన మాట ప్రకారం 2019 ఎన్నికల మేనిఫెస్టోనే పవిత్ర మత గ్రంథంగా భావించి మహిళలకు ఆసరా,చేయూత, నవ శకం, చేదోడు, అమ్మ ఒడి విద్యా దీవెన సున్నా వడ్డీ వంటి నవరత్న పథకాలను అవినీతి రహితంగా పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికి జగనన్న చేర్చడం జరుగుతున్నదని కావున రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో మన జగనన్న తరపున పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆడారి ఆనంద్ కుమార్ గారిని ఆశీర్వదించాలని అక్క చెల్లెమ్మలను కోరడం జరిగింది. పార్టీ పరిశీలకులుఎస్. ఎ. రెహమాన్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో మహిళలకు అగ్ర తాంబూలం అని తెలియజేసి జగన్మోహన్ రెడ్డి చెప్పాడంటే, చేశాడంతేలి అని తెలియజేయడం జరిగింది. కావున రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మరల జగనన్న ఆశీర్వదించాలని ఆయన తరపున పోటీ చేయుచున్న మన నియోజకవర్గ అభ్యర్థి లిఆడారి ఆనంద్ కుమార్‌లి గారిని అత్యధిక గెలిపించాలని అక్కచెల్లెమ్మలకు విజ్ఞప్తి చేశారు. పి రాజబాబు మున్సిపల్ కమిషనర్ జీవీఎంసీ మాట్లాడుతూ 2019 ఏప్రిల్ నెల నాటికి సుమారు 27 వేల కోట్ల రూపాయలను డ్వాక్రా సంఘాలకు అప్పటివరకు ఉన్న రుణాలు మొత్తాన్ని నాలుగు విడతల్లో వాళ్ల డ్వాక్రా సంఘాలు ఖాతాలకు జమ చేయుటకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ఈనాటికి మూడు వాయిదాలకు గానూ సుమారు 20 వేల కోట్ల రూపాయలు వరకు వారి ఖాతాకు ఆసరా పథకం ద్వారా మహిళలకు ఖాతాలకు జమ చేయడం అయిందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

సీపీఐ ఇంటింటి పాదయాత్రను విజయవంతం చేయండి
అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర-రావికమతం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ఈనెల 14వ తేదీ నుండి సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్రలో భాగంగా జిల్లాలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పిలుపునిచ్చారు గురువారం సిపిఐ మండల కార్యదర్శి జోగిరాజు ఆధ్వర్యంలో మండలంలో గల జి. చీడిపల్లి గ్రామంలో మండల కమిటీ సమావేశంలో జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీ కరణ, మతోన్మాదం వంటి మోడీ వ్యతిరేక విధానాలను, మరియు రాష్ట్రం లో పథకాలు అమలు చేస్తున్నప్పటికీ అభివృద్ధి శూన్యమని పలు కేంద్ర రాష్ట్ర విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాదయాత్రలో చేపడుతున్నట్లు వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జోగారావు, సేనపతి శ్రీను, ఈశ్వర్ రావు, గోగం రామన్న దొర, సభ్యులు పాల్గొన్నారు.

16న తొలి విడత చందనం అరగదీత

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారికి తొలివిడత చందనం అరగదీత నెల ఈన16వ తేదిన ప్రారంభం కానుంది. 23న స్వామి వారి నిజరూప దర్శనం(చందనోత్సవం) అనంతరం, నాటి అర్ధ రాత్రి స్వామికి తొలివిడతగా మూడు మణుగుల (125) చందనం సమర్పిస్తారు. స్వామివారికి సమర్పించే మూడు మనుగుల చందనం సమర్పణ గాను పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ముహుర్తం ఖరారైందని ఆలయ వైదిక వర్గాలు తెలిపాయి. శాస్త్ర, ఆచార ప్రకారం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు ఆలయ ప్రధనార్చకులు జి. శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు డాక్టర్ టి.పి.రాజగోపాల్, ఇతర వైదిక స్వాములు, ఈఓ (ఇంచార్జ్) వి. త్రినాధరావు ఆధ్వర్యంలో ముందుగా సుగందపు చెక్కలను కీ స్వామికి (సింహాద్రి అప్పన్న) పాదాలు చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయ ఇఓ వైదిక వర్గాలు, సిబ్బంది చందనాన్ని సాంప్రదాయం ప్రకారం అరగదీస్తారు. వైదిక పెద్దలు పర్యవేక్షణలో ఆలయ సిబ్బందికి ఆలయం తరుపున సాంప్రదాయ దుస్తులను కార్యనిర్వాహణాధికారి పంపిణీ చేయనున్నారు.

'ఫ్యామిలీ డాక్టర్ తో ఇంటి వద్దకే వైద్యం : ఉపముఖ్యమంత్రి బూడి

విశాలాంధ్ర-కె. కోటపాడు : ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రతి పేదవాడికి నిత్యం ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో ఆయన 17.50 లక్షల రూపాయలతో నిర్మించిన విలేజ్ వెల్నెస్ సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రతి గ్రామాలలో డాక్టరు వైయస్సార్ ఆరోగ్య హెల్త్ క్లినిక్ లు నిర్మించడం జరిగిందన్నారు. కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండే విధంగా అవసరమైన వారిని గుర్తించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఎంతో మేలుచేస్తుందన్నారు. మండలానికి రెండు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి ఇద్దరు డాక్టర్ల తో పాటు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య శాఖ అధికారి జ్యోతి, జడ్పీటిసి అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కి అండగా.. మళ్ళీ ముఖ్యమంత్రి ని చేయడమే లక్ష్యంగా..

విశాలాంధ్ర-నక్కపల్లి: నక్కపల్లి మండలంలో సర్పంచ్ లు ఎంపిటిసిలు ముఖ్యనాయకులంతా ఏక తాటిపై ఉంటమని పలువురు నాయకులు ప్రకటించారు. గురువారం నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద వీరంతా సమావేశమయ్యారు. ముందుగా వై ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనం తరం పేద వాడి కోసం ఫ్యామిలి డాక్టర్ పథకాన్ని ప్రవేశ పెట్టిన జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ సీనియర్ నాయకులు మనిరాజు. జెడ్పిటిసి కాసులమ్మ మాట్లాడుతూ ఎంపిపి ఏనుగుపల్లి రత్నం పై బుధవారం జరిగిన దాడి ఘటన దురదృష్టం అన్నారు. ఇటువంటి ఘటనలు సాదారణ మన్నారు. ఆమెకు మండలంలో అందరు నాయకులు ప్రజాప్రతినిధులు అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఎంపిపి రత్నం మాట్లాడుతూ దళిత మహిళా అని చూడకుండా కొంతమంది నాపై దాడికి పాల్పద్దారన్నారు. ఆ సమయంలో నాకు అండగా నిలిచి కేసు నమోదు చేసేవరకు అండగా నిలిచిన నా సోదరులందరికి రుణ పడి ఉంటానన్నారు. సమావేశం లో వీసం రామకృష్ణ, సర్పంచి గుణిపూడి సురేష్ వర్మ, భార్గవ్,రత్నకుమారి, వెదుళ్ల రమణ, సాదిరెడ్డి శ్రీను, కొండలరావు, పొడగట్ల వెంకటేష్, పెదాపూడి శంకర్రావు, నెల్లిపూడి సురేష్ వర్మ కాళ్ళ శ్రీను ఎంపిటిసిలు నిట్ల గోవిందు,గొర్ల గోవిందు,గంట తిరుపతిరావు,వైస్ ఎంపీపీ వీసం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

రూ.115.71 కోట్లతో జీ-20 కి జీవీఎంసీలో అభివృద్ధి పనులు
మేయర్, కమిషనర్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : ఇటీవల విశాఖ నగరంలో జీ20 సమావేశాలకు అభివృద్ధి వనుల నిమిత్తం జీవీఎంసీ పరిధిలో రూ.115.71 కోట్లు ఖర్చు చేసినట్లు నగర మేయర్ హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ పి రాజబాబు గురువారం సంయుక్తంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మొత్తం విశాఖ నగరంలో రూ.160 కోట్లతో అంచనా అభివృద్ధి పనులు చేపట్టామని, వివిఎంఆర్డిఏ, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి వంటి విభాగాల నుండి ఇతర నిధులు ఖర్చు చేశారన్నారు. జీవీఎంసీ పరిధిలో ఏ బి సి కేటగిరీలో పనులు విభజన చేపట్టి పనులు జరిపామన్నారు. ఏ క్యాటగిరిలో విశాఖపట్నం ఎయిర్ పోర్టు నుండి తెలుగు తల్లి ఫ్లైఓవర్, సిరిపురం జంక్షన్, పెదవాల్తేరు కురుపాం టవర్స్ మీదగా బీచ్ రోడ్, రాడ్స్ అండ్ బ్లూ హోటల్ వరకు 127 పనులకు గాను, 48. 14 కిలోమీటర్లు గాను రూ. 32.62 కోట్లతో వివిధ పనులు చేపట్టినట్లు తెలియజేశారు.బి క్యాటగిరిలో ఫిషింగ్ హార్బర్ నుండి పార్కు హోటల్ జంక్షన్ వరకు బీచ్ రోడ్ లో 26 పనులకు గాను ఐదు కిలోమీటర్ల దూరంలో 8 కోట్ల 11 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలియజేశారు. సి కేటగిరీలో వివిధ ముఖ్యమైన మార్గాల్లో ప్రజాప్రతినిధుల నగర పర్యటన నిమిత్తం 230 పనులకు రూ. 70.72 కోట్లు చేపట్టినట్టు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా బీటీ రోడ్లకు రూ.27.55 కోట్లు, కర్బు,మెడియన్ రిపేర్లకు, పెయింటింగ్ లకు రూ.5. 42 కోట్లు , ఐరన్ గ్రిల్స్ పెయింటింగ్ కు రూ. 4.64 కోట్లు ఫుట్ పాత్ ల నిర్మాణంకు రూ. 23.40 కోట్లు, ఫుడ్ పాతుల పెయింటింగ్ కు రూ. 62 లక్షలు, లైన్ మార్కింగ్, జీబ్రా లైన్స్, స్లైడ్స్ కోసం 7.25 కోట్లు, ఆదర్శ నగర్ నుండి ఎయిర్ పోర్టు వరకు మొక్కల పెంపకం, వాకింగ్ ట్రాక్, చెట్లు రంగులు వేయటం కోసం 8.79 కోట్లు ఖర్చు చేసినట్లు తెలియజేశారు. సూచిక బోర్డులు, అడ్వర్టైజ్మెంట్ లు, ఫ్లెక్సీలు, బయో రేడియేషన్, కియోస్కో కోసం 4.14 కోట్లు ఖర్చు చేసినట్లు తెలియజేశారు. యోగా, పడవల పోటీ, గాలి పటముల పండగ, మారథాన్ పరుగు వంటి ఇతర ఖర్చులు కోసం 2.95 కోట్లు చేసినట్లు తెలియజేశారు. పనుల్లో ఎక్కడ నాణ్యత లోపించలేదని, ప్రత్యేక కమిటీ పర్యవేక్షణ తనిఖీతోనే పనులు చేపట్టామని కమిషనర్ ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ , వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ 43 ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభ మండలం పార్టీ కార్యాలయంలో బీజేపీ 43 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు ముందుగా జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ నేటికీ 43వ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నదని మహనీయులు మేధావులు పెద్దలు నాటి తరం నేతలు శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ రూపకల్పన చేసిన జనసంఘ వారసత్వమే నేటి బిజెపి అని అన్నారు భారతరత్న అటల్ సుపరిపాలన పాలన స్వర్ణ యుగమును తలపించినదని అన్నారు. నేడు మోడీ పాలనలో దేశం ఆర్థికంగా శక్తివంతంగా ఎదుగుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యముగా మోడీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అర్హులైన లబ్ధిదారులకు అందేలాగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు గత రెండు సంవత్సరాల క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా తరిమికొట్టటానికి అతి తక్కువ వ్యవధిలో వైద్య సదుపాయాలను కల్పించి ప్రజల ప్రాణరక్షణ చేశారని అన్నారు పీఎం కేర్ ద్వారా 63 వేల వెంటిలేటర్లు ఆస్పత్రులకు సరఫరా చేశారని ఉత్తరాంధ్ర కోసము నాలుగు వేల రెండు వందలకు పైగా పెంటిలేటర్లు ఏపీ కు పంపిణీ చేశారని అన్నారు. ఉప్పాడ అప్పారావు ప్రసంగిస్తూ దేశంలో విద్య వ్యాప్తికి మూలాధారము పాఠశాలలో మౌలిక వసతులు రూపకల్పన అని గ్రహించి ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణము,, నూతన బెంచీలు, విద్యుత్ నవీకరణ ఫ్యానులు అందజేసి పాఠశాల స్థాయి నుంచి క్రీడ అభివృద్ధి కోసం క్రీడా ప్రాంగణాలను నిర్మించి, శిక్షణ, ఇప్పించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చే లాగా క్రీడాకారులను తీర్చిదిద్దిన ఘనత మోడీ దే అని అన్నారు. కార్యక్రమంలో పద్మనాభ మండల అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి లు పాలూరి కృష్ణారావు, మహంతి అప్పల రమణ పార్టీ సీనియర్ నేతలు సారిక ప్రకాష్, వి.వరదేశి నాయుడు గెద్ద అప్పల నాయుడు యువ మోర్చా అధ్యక్షుడు హంస మహేష్, విశాఖ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఏలూరి ధర్మావతి, గణేష్, గేదెల శ్రీహరి టి అప్పలనాయుడు ఎన్ చిన్నయ్య మొదలగు వారు పాల్గొన్నారు. కార్యక్రమం తదనంతరము ఈ సందర్భంగా ఆహుతులు అందరికీ శీతల పానీయములు స్వీట్స్ పంపిణీ చేశారు.

దేశంలోనే అతి పెద్ద జాతీయ పార్టీగా..

విశాలాంధ్ర- ముంచింగిపుట్టు: ముంచింగిపుట్టు మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించామని పార్టీ మండల అధ్యక్షుడు వంతల లక్ష్మణరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ 1980వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి అంచలంచెలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రాలలో విస్తరించి దేశంలోనే అతి పెద్ద జాతీయ పార్టీగా విస్తరించిందని ఆయన అన్నారు. రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికలో అరకు నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థికు గెలుపు దిశగా నాయకులు కార్యకర్తలు అభిమానులు పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రెయ్యాల మత్యారాజు, మండల ఉపాధ్యక్షులు కొర్ర సుబ్బారావు కొడ వెంకట్రావు ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు గిరిజన మోర్చా అధ్యక్షులు కర్రిబాబు మండల కో కన్వీనర్ గణేష్ సోషల్ మీడియా కన్వీనర్ భగత్ రామ్ సాంబశివరావు పడాల్ పి.సిద్దేశ్వర రావు ముక్కి జగనాదం చంద్రరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM
O.S.345/2022

Between :
Sri Sigala Ramesh Kumar & another ....Plaintiffs
And
M/s. Rajahamsa Granites, Rep. by its Managing Partner Sri P. Satyanarayana Raju & another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Rajahamsa Granites, Rep. by its Managing Partner Sri P. Satyanarayana Raju, R/at D.No.39-8-51/1, Muralinagar, Visakhapatnam.

Please take notice that the above suit is filed by the plaintiffs seeking Mandatory Injunction etc., against you and the same is posted to **25-04-2023** for your appearance on which date, you are required to appear before the above Hon'ble Court either in person or through your Advocate at **10.30 A.M.**, failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

(By Order)
DDM &Co.,
SRINIVAS AJJARAPU &
N.S. MOHAN
Advocates, Visakhapatnam

కోర్టు నోటీసు

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAYAPETA, KRISHNA DT, A.P.
I.A.No.240/2022 in OS 159/2022

Between :
Jonnalagadda Chitti Babu, S/o. Narasimha Rao, Vykuntapuram (V), Amaravathi (M), Guntur (Dt) **- Plaintiff**
And
1. Yarlagadda Sambasiva Rao, S/o. Rama rao,
2. M/s. HIMASRI HOUSING PROJECTS PVT. LTD. **- Respondents/ Defendents**

To,
R1 : *Yarlagadda Sambasiva Rao,* S/o. Rama Rao, R/o. D.No. 31-17-11, Duvvada, Vadlapudi, Kurmannapalem, Visakhapatnam.
R2 : **M/s. HIMASRI HOUSING PROJECTS PVT. LTD.**
Rep by its Managing Director
K. Surendrababu, R/o. D.No. 59A-10-1/5, Near Kasa TVS Show Room, Chandalok Complex, K.P. Nagar, Vijayawada, NTR Dist.

పై నంబర్లు గల దావాలో మీరు ఐరువురికి శ్రీ కోర్టు ద్వారాను, మరియు రిజిస్టరు పోస్టుద్వారాను శ్రీ కోర్టు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కావాలని కాలయాపన చేసిన కారణమున శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారము ఈ పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.10-4-2023వ తేదీకై వాయిదా వున్నది. సదరు తేది ఉదయం 10.30గంటలకు మీరు స్వయముగాగాని, మీ ప్లీడరుగారి ద్వారాగాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల దావా తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియచేయటమైనది.

వాయిదా తేది : 10-4-2023 జగ్గయ్యపేట
(By Order of the Court)
బోండలపాటి రామకృష్ణారావు, బి.ఎస్సి, ఎల్.ఎల్.బి.
కట్టా కిరణ్ కుమార్, అడ్వకేట్, నందిగామ
నరసింహారెడ్డి, అడ్వకేట్, జగ్గయ్యపేట

కోర్టు నోటీసు

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAYAPETA, KRISHNA DT, A.P.
I.A.No.240/2022 in OS 159/2022

Between :
Jonnalagadda Chitti Babu, S/o. Narasimha Rao, Vykuntapuram (V), Amaravathi (M), Guntur (Dt) **- Plaintiff**
And
1. Yarlagadda Sambasiva Rao, S/o. Rama rao,
2. M/s. HIMASRI HOUSING PROJECTS PVT. LTD. **- Respondents/ Defendents**

To,
R1 : *Yarlagadda Sambasiva Rao,* S/o. Rama Rao, R/o. D.No. 31-17-11, Duvvada, Vadlapudi, Kurmannapalem, Visakhapatnam.
R2 : **M/s. HIMASRI HOUSING PROJECTS PVT. LTD.**
Rep by its Managing Director
K. Surendrababu, R/o. D.No. 59A-10-1/5, Near Kasa TVS Show Room, Chandalok Complex, K.P. Nagar, Vijayawada, NTR Dist.

పై నంబర్లు గల I.A.లో మీరు ఐరువురికి శ్రీ కోర్టు ద్వారాను, మరియు రిజిస్టరు పోస్టుద్వారాను శ్రీ కోర్టు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కావాలని కాలయాపన చేసిన కారణమున శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారము ఈ పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.10-4-2023వ తేదీకై వాయిదా వున్నది. సదరు తేది ఉదయం 10.30గంటలకు మీరు స్వయముగాగాని, మీ ప్లీడరుగారి ద్వారాగాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల I.A. తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియచేయటమైనది.

వాయిదా తేది : 10-4-2023 జగ్గయ్యపేట
(By Order of the Court)
బోండలపాటి రామకృష్ణారావు, బి.ఎస్సి, ఎల్.ఎల్.బి.
కట్టా కిరణ్ కుమార్, అడ్వకేట్, నందిగామ
నరసింహారెడ్డి, అడ్వకేట్, జగ్గయ్యపేట

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

సంపూర్ణ బంద్ నిర్వహించిన సుకుమా, కుంట వాసులు

విశాలాంధ్ర-చింతూరు: చతిస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కేంద్రంలో ఒక యువకుడు హిందూ మతాన్ని, బజరంగ్దళ్ పార్టీని కార్యకర్తలను చెప్పరాని బూతు పంచాంగాన్ని వీడియో చేసి సోషల్ మీడియాలో పోస్టింగ్ చేశాడు. ఆ వీడియో వైరల్ అయింది. ఆగ్రహం చెందిన సుకుమా జిల్లా వాసులు సుకుమా లోను, కుంట తాసిల్ కేంద్రంలోనూ గురువారం బంధ్ కు పిలుపునిచ్చారు. గురువారం యువకుడి చర్య పై నిరసిస్తూ తలపెట్టిన బంధు సంపూర్ణంగా జరిగింది. కుంటలో గురువారం జరగాల్సిన సంత మార్కెట్ ను కూడా బంద్ చేశారు. అటు సుకుమా జిల్లా

కేంద్రంలో అశ్లీల పదాలతో వీడియో పోస్టింగ్ చేసిన యువకుడు నీ పట్టుకొని మత పెద్దలు, బజరంగ్ దళ్ కార్యకర్తలు దేహశుద్ధి చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. అతనిపై రెండు ఎఫ్ఐఆర్లను నమోదు చేసి కేసును ఫైల్ చేశారు. దీంతో ప్రశాంతంగా బంద్ జరిగింది.

జగనన్నే మా భవిష్యత్తు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చింతపల్లి : వైకాపా అధినేత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమం గోడ పత్రిక ని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, జడ్పిటిసి పోతురాజు బాలయ్య లు పార్టీ శ్రేణులతో కలిసి మన్యం ఆరాధ్య దైవం, గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఏ విధంగా లబ్ధిదారులకు చేరుతున్నాయో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి తెలుసుకొనేందుకు దోహదపడుతుందని తెలిపారు. సామాన్య కార్యకర్త నుంచి ఎంపీటీసీలు వరకు ప్రతి ఒక్కరు ప్రతి గ్రామంలో పర్యటించి జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ప్రభంజనం కనిపించేలా కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఆ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు అందిపుచ్చుకొని వినియోగించు కోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీల ప్రచారాలను తిప్పి కొట్టడానికి ఈ అస్త్రం ఉపయోగించుకోవాలని ఎంపీటీసీలు, సర్పంచ్ లు పార్టీ కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఉప సర్పంచ్ షేక్ నూరు సాహెబ్, మండల కన్వీనర్ కురసా తిరుపతి, సోషల్ మీడియా కో కన్వీనర్ జల్లి రవి, వైసిపి నాయకులు కే లోవ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర -రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తంటికొండ సచివాలయం వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ నందు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంను, రాజవొమ్మంగి జడ్పీటీసీ వడుగులజ్యోతి ,ఎంపీటీసీ అవుగడ్డ నిర్మల దేవి, సర్పంచ్ ఆగురి శుభలక్ష్మి సమక్షంలో వైద్యధికారి లిఖిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు, పిల్లలకు మరియు దీర్ఘకాల వ్యాధులైన బిపి, షుగరు, గుండె సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేసి మందులు అందజేసామని, రక్త పరీక్షలు షుగరు, హెచ్ బి,తో పాటు 14 రకాల రక్త పరీక్షలు చేసి, మందులు అందజేసామని తెలిపారు, సచివాలయ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు,స్కూల్స్, మంచం మీద నుండి లేవలేని స్థితిలో ఉన్న పేషేంట్స్ ఉన్న ఇంటికి వెళ్లి విజిట్స్ చేయుట జరుగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాసిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్,ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

500 మంది గిరిజనులకు దోమతెరలు

విశాలాంధ్ర-జిమాడుగుల: మండలంలో జిమడుగుల పోలీసు వారు మరియు సీఆర్‌పీఎఫ్ 198 బిఎన్/ఎసీఓవై ఆధ్వర్యంలో గురువారం ఈదులు బైలు, బూస్పల్లి, జోగులు పుట్టు మరియు జి మాడుగులు పలు గ్రామాలు గిరిజన ప్రజలకు దోమతెరలను 500 మందికి ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో జిమాడుగుల సిఐ సత్యనారాయణ గారు మాట్లాడుతూ గిరిజనులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య నియమాలు పాటించడంలో ఇది ఒక నియమం అని ఇది ప్రతి గిరిజనులు పాటించాలని మీ ఆరోగ్యమే మా భద్రతాన్ని ప్రతి ఒక్కరికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ ఓసి రాజా కేజీ మరియు జిమడుగులో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఎస్సై శ్రీనివాస్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది జిమడుగుల పోలీస్ సిబ్బంది ,మహిళా పోలీస్ ,వాలంటీర్లు, జిమాడుగుల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-జిమాడుగుల: గురువారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు జి.మాడుగుల మండల కేంద్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించడమైంది. కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు మాట్లాడుతూ 18 సచివాలయల పరిధిలో ఉన్నటువంటి సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయల కన్వీనర్లు గృహశారాదులు వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు వార్డు సభ్యులు లిగడప గడపకు వెళ్లి జగన్నానే మా భవిష్యత్తు" "మా నమ్మకం నువ్వే జగన్‌లి అను ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసింది కోరడమైనది ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు సూర్మనీ మత్యకొండంనాయుడు సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు సురభంగి రామకృష్ణ లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర సింగర్భ సర్పంచ్ మసాడి గంగరాజు సింగర్భ సచివాలయం కన్వీనర్ వండ్లబు సూర్యప్రకాష్ నాయుడు కిల్లంకోట సర్పంచ్ బుటరీ శంకర్ రావు భీరం వైస్ సర్పంచ్ మాతే సన్యాసయ్య పెద్దలోచలి కన్వీనర్ బోడిగి ఉమకళ్యాణ్ లువ్వాసింగి గృహసారథి జర్త సింహాచలం పాల్గొన్నారు.

జగనన్నను మరల ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేద్దాం

విశాలాంధ్ర-కె. కోటపాడు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరల 2024 లో ముఖ్యమంత్రిగా చేయడమే ధ్యేయంగా అందరము కలిసికట్టుగా పని చేద్దామని ఎంపీపీ. రెడ్డి జగన్మోహన్. లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు. మండల వాలంటీర్లు కన్వీనర్ ఏటుకూరి రాజేష్. అన్నారు మండలంలోని పెంద్రంగి.. లంక వాని పాలెం గ్రామాలలో గురువారము గృహ సారధులు. వాలంటీర్ల కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు ఈనెల ఏడవ తేదీ నుంచి జరుగు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం లో గృహ సారధులు ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించాలన్నారు. అందుకు కావలసిన ప్రసార సామాగ్రిని అందజేశారు. గృహ సారధులు సచివాలయ కన్వీనర్లు కలిసికట్టుగా సైనికుల పనిచేసి మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా ఆయన అందజేసిన పథకాలను ప్రజలకు వంచన లేకుండా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంద్రంగి సర్పంచి. రామలక్ష్మి.. ఎంపీటీసీ గోవి. వైయస్సార్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ వెంకటరావు. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు

విశాలాంధ్ర- పెదగంట్యాడ: ఈ రోజు తన పుట్టిన రోజు సందర్భంగా విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు, ఉక్కు నిర్వాసిత నాయకులు, పీబీఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పులి వెంకట రమణారెడ్డి రెడ్డి తమ ట్రస్ట్ తరపున పేద విద్యార్థులకు అవసరం అయినా పుస్తకాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భములో ఆయన మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలియ చేసిన ప్రతి ఒక్కరికీ అలాగే తన వెన్నంటి ఉండే కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల మొదలైన మన గ్రామ దేవత శ్రీ పెంటమాంబ అమ్మవారి పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పండుగలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, పులి సురేష్ రెడ్డి, పెద్దలు నామాల పెంటయ్య దోమ్మేటి అప్పారావు యువకులు పాల్గొన్నారు.

నేటి నుంచి మా జగనన్నే మా భవిష్యత్తు ప్రారంభం

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్నారని, వీటితో పాటు ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలను శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరుగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాలను అమలులోకి తీసుకు వస్తున్నారని చెప్పారు. వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహసారథులపై ఉందని అన్నారు. ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా సచివాలయాలు, వాటికి అనుబంధంగా కన్వీనర్లను, గృహసారథులను నియమించి అతి పెద్ద వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని అమర్నాథ్ చెప్పారు. వీరంతా రాష్ట్రంలోని కోటి 60 లక్షల గృహాలకు వెళ్లి వారి కష్ట సుఖాలను తెలుసుకుంటారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి వారికి వివరిస్తారు. గత ప్రభుత్వ పాలన, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలన మధ్య వ్యత్యాసాన్ని వారు ప్రజలకు వివరిస్తారని ఆయన తెలియజేశారు. కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంట్లో ఐదు నుంచి పది నిమిషాల పాటు ఉండి వారి నుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటారని అమర్నాథ్ చెప్పారు. ఈ ప్రతిష్టమైన వ్యవస్థతోనే 2024 ఎన్నికలకు వెళతామని, జగన్మోహన్రెడ్డిని మళ్లీ సీఎం గా చేసుకుంటామని ఆయన చెప్పారు.

బిదేశ నాయకులకు జనసేన ఇచ్చే గౌరవం ఇదేనా..

దాడి వీరభద్రరావు కుటుంబంలో నేను కూడా సభ్యుడినే .. అది మా సొంత కాలేజీ.. దేశ నాయకులకు నివాళులర్పిస్తున్నప్పుడు నినాదాలు చేయడం సబవా? అంటూ బుధవారం నాటి ఘటనపై మంత్రి స్పందించారు. స్థానిక చోడవరం బస్ స్టాప్ వద్ద బుధవారం బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద మంత్రి అమర్నాథ్ నివాళులర్పిస్తున్న సమయంలో పక్కనే ఉన్న కాలేజీ విద్యార్థులు జనసేనకు అనుకూలంగా నినాదాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాజకీయ దుమారం రేగుతున్న నేపథ్యంలో మంత్రి అమర్నాథ్ బుధవారం దీనిపై వివరణ ఇచ్చారు. తాను పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసినప్పుడు ఇటువంటి నినాదాలు ఎవరు చేసినా తాను పెద్దగా పట్టించుకునే వాడిని కాదని, కానీ దేశ నాయకులకు నివాళులర్పించినప్పుడు ఇటువంటి నినాదాలు ఇవ్వడాన్ని ఎవరైనా సమర్థిస్తారా ? అని అమర్నాథ్ ప్రశ్నించారు. కాలేజీలోకి పోలీసులు వెళ్లి విషయం తెలుసుకున్నారే తప్ప విద్యార్థులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన చెప్పారు. వెంటనే తాను సిఐని పిలిపించి విద్యార్థులపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించానని అమర్నాథ్ వివరించారు. దేశ నాయకుల మీద గౌరవం ఉన్నవారు ఎవరైనా ఈ ఘటనను సమర్థిస్తారా? జనసేన పార్టీ అధ్యక్షుడు ఈ ఘటనను సమర్థిస్తాడా? మద్దతు ఇస్తారా ? అన్నది ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నానని అమర్నాథ్ చెప్పారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ జగనన్నే మా భవిష్యత్తు పోస్టరును మంత్రి అమర్నాథ్ ఆవిష్కరించారు.

జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పై జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారిణి డాక్టర్ లక్ష్మి గురువారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. మండలంలోని గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంభేరుపురం, గజపతినగరం మరియు వెంకన్నపాలెం పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో అమలు జరుగుతున్న టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రారంభం పరీక్ష అంత్య పరీక్షల స్థాయి నమోదును పరిశీలించడం తో పాటు 3,4%ద%5తరగతుల విద్యార్థుల స్థాయిలను ప్రత్యక్ష పరిశీలన చేయడంతో పాటు ,ప్రారంభం పరీక్ష అంత్య పరీక్షల నమోదులో ఉన్న వ్యత్యాసం లను విద్యార్థుల వారీగా పరిశీలించటం జరిగింది. అనంతరం అంభేరుపురం లో రాగి జావ పంపిణీ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. వెంకన్నపాలెం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి. కె.వి.యమ్.నాయుడు, ప్రధానోపాధ్యాయులు రమేష్ , నాగరాజు, రమణమ్మ శివాజీ, జగ్గారావు, మను తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య పథకంలో అర్హులను గుర్తించాలి

విశాలాంధ్ర-రావికమతం : మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన లబ్ధిదారులు అందరిని గుర్తించాలని కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వరహాలు తెలిపారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం సందర్శించిన సర్పంచ్ మిషన్ వాత్సల్య పథకం గురించి, గ్రామానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామపంచాయతీలో గల బుడ్డి బంధ, కవగుంట అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తించే విధంగా అన్ని ధ్రువపత్రాలను తయారు చేయించి దరఖాస్తు చేయించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రజలకు ఎంతో మేలు కలిగిస్తుందన్నారు. తల్లిదండ్రులను ,తల్లి లేక తండ్రిని కోల్పోయిన వారి పిల్లలకు అలాగే భర్తతో విడాకులు తీసుకున్న వారి పిల్లలకు ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా నెలకు 4 వేల రూపాయలు చొప్పున ఈ పథకం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి తల్లిదండ్రులు ,తల్లి లేక తండ్రిని కోల్పోయిన అనాథ పిల్లలను ఆదుకునే దిశగా వారి పోషణ నిమిత్తం ప్రభుత్వం స్పాన్సర్ షిప్ గా ప్రతినెల అందించనుందన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే బుడ్డి బంధం అంగన్వాడీ కేంద్ర పరిధిలో ఐదుగురిని, కవగుంట అంగనవాడి పరిధిలో 12 మందిని గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ ఈ పథకానికి సంబంధించిన ధృవపత్రాలన్నిటిని తయారు చేయించి కార్యాలయానికి ఈనెల 15 లోపుగా పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వెంకటలక్ష్మి ఆయా మని ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, లబ్ధిదారుల పలువురు పాల్గొన్నారు.

బోయ,వాల్మీకి,బెంతు, ఒరియాలను ఎస్టీ లో చేర్చరాదు

దొడ్డి పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: బోయ వాల్మీకి,బెంతు, ఒరియా లను ఎస్టీ జాబితాలో చేర్చరాదని లోదొడ్డి పంచాయతీ సర్పంచ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో పంచాయితీ పాలకవర్గం గురువారం ఏకగ్రీవ తీర్మానం చేశారు, గురువారం లోదొడ్డి పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులు జర్తా రాజబాబు అధ్యక్షతన పంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది,ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ,బోయ,వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించడం జరిగిందని తెలిపారు,ఎటువంటి గిరిజన సాంప్రదాయాలు లేని బిసి ఏ లో ఉన్న బోయ వాల్మీకి,బెంతు ఒరియ కులాలకు చెందిన 40లక్షలు మందిని ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వం 52 జీవో తీసుకురావడం జరిగిందని దీనివలన ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నిజమైన గిరిజనులు 25 లక్షల మందికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో విద్య, వైద్యం,రహదారులు, తాగునీరు,విద్యుత్ వంటి పూర్తిస్థాయి సౌకర్యాలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తక్షణం ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 52 ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ, పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో లోదొడ్డి వైస్ సర్పంచ్ బుతారి రాజుబాబు,వార్డు సభ్యులు, జర్తా రాజుబాబు, పొత్తూరు సింహద్రి,కె మంగి రెడ్డి,పి లోవరాజు,కె రాజు బాబు, పాల్గొన్నారు.

భారీగా గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం భారీగా గంజాయి స్వాధీనం చేసినట్టు ఒక వ్యక్తిని కారు అదుపులో తీసుకోగా మరో ఇద్దరు వ్యక్తులు పరారైనట్టు విశ్వసనీయ సమాచారం .ఏజెన్సీ ప్రాంతాల నుండి మైదాన ప్రాంతాలకు గంజాయి తరలించడానికి స్మగ్లర్లు ముందు రోజు రాత్రి గెస్ట్ హౌస్ లో బసేసి తర్వాత రోజు కార్లో లోడ్ చేసినట్టు మారేడిమిల్లి పర్యాటక ప్రాంతం కావడంతో టూరిస్ట్ ల వచ్చి ఏదో ఒక రిసార్ట్లో బస చేయడం సమయం చూసుకుని అదే తడవుగా తమ వచ్చిన పని పూర్తి చేసుకోవడానికి అనుకూలంగా మారేడుమిల్లిని స్మగ్లర్లు ఎంచుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం ఈ విషయమై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

జగనన్నే మా భవిష్యత్తు పై ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పత్రికా సమావేశం ఏర్పాటు చేసి అనంతరం గొల్లలపాలెం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ ప్రధాత డా"బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒకే ఒక్క సీఎం మన జగన్ ని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార వైసీపీ మరో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టబోతుందని ఇప్పటికే ప్రణాళికలను సిద్ధం చేసి ప్రజల్లోకి రేపటినుండి అనగా 7 తేది నుండి 14రోజుల పాటు 20తేదీ వరకు సుమారుగా 7 లక్షల మంది సైనికులతో ప్రతి ఇంటికీ 'జగనన్నే మా భవిష్యత్తు' అంటూ ముందుకెళ్లాలని నిర్ణయించిన నేపథ్యంలో దక్షిణ నియోజకవర్గం లో 2700మంది జనసైనికులతో ఉన్న ప్రజల వద్దకు వెళున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్టేట్ ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, స్టేట్ రెల్లి కుల చైర్మన్ వద్దాది మధుసూదన్ రావు, స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, ద్రోణంరాజు శ్రీవాత్సవ, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, జీవీఎంసీ కార్పొరేటర్లు, వార్డ్ ప్రెసిడెంట్స్, స్టేట్ &జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, వార్డ్ సచివాలయం కన్వినర్స్, గృహశారదులు, వందల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ గురుకుల బాలికల పాఠశాలలో 5వ తరగతికి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సత్యవేణి గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు, 2022ు23 విద్యా సంవత్సరంలో ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినులు దరఖాస్తు చేసుకోనడానికి అర్హులన్నారు విద్యార్థినులు ఈ నెల 31 లోగా ఏపీ గురుకుల వెబ్సైట్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తల్లిదండ్రుల ఆదాయం లక్ష రూపాయలు లోపు ఉన్నవారే అర్హులని ,ఎస్టిలకు 78 శాతం సీట్లు , ఎస్సీలకి 12 శాతం, బీసీలకి 5 శాతం, ఏసిక్యూ లకు3శాతం, ఓసిలకు 2 శాతం ప్రభుత్వ కేటాయించడం జరిగిందన్నారు , ప్రవేశ పరీక్ష వచ్చేనెల 0ెు5ు2023 జరుగుతుందని, ప్రవేశ రుసుము లేదని ప్రిన్సిపాల్ సత్యవేణి తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థినులు తల్లిదండ్రులు అందరూ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

నేరుగా ప్రజల వద్దకు వెళ్లి...



విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ గోపాలపట్నం, కుమారి కళ్యాణ మండపం లో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఎ పి ఎం ఎస్ ఎం ఎస్ ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు జి వి ఎం సి 91, 92 వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, కన్వీనర్లు, ఆర్పీలు, సారధులు, వాలంటరీలతో ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు విచ్చేసి ఈనెల 7వ తేదీ నుంచి 20 వరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని 91, 92 వార్డులలో నిర్వహించాలని ఆయన సూచించారు. సచివాలయం కన్వీనర్లు గృహసారథులు వాలంటరీలతో కలిసి నేరుగా ప్రజల వద్దకు వెళ్లి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడాను వారికి వివరించి మన ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు నుంచి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఆయన కోరారు. సచివాలయం కన్వీనర్లు ముఖ్య నాయకులు మరియు గృహసారథులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సత్వరమే ప్రభుత్వానికి తెలియజేస్తే మరింత మెరుగైన వరి పాలన అందించడం సాధ్యమవుతుందని అన్నారు. కన్వీనర్లు గృహ సారధులు సమిష్టిగా కృషిచేసి జగన్ మోహన్ రెడ్డిని రాబోయే 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, 89, 90, 91, 92 వార్డుల ఇంచార్జ్ గేదెల మురళీకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, ఆర్పీలు గృహ సారథులు, వాలంటరీలు, అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బిజెపి పాడేరు నియోజకవర్గ కన్వీనర్ కృష్ణారావు

విశాలాంధ్ర-చింతపల్లి : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం చింతపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, కేంద్ర కాఫీ బోర్డు వాణిజ్య విభాగం సభ్యుడు జైతి ప్రభాకర్ ఆధ్వర్యంలో, పార్టీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి పాడేరు నియోజకవర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980లో దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన పార్టీ లో మొట్టమొదటి పార్టీ అధ్యక్షులుగా కీర్తిశేషులు మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్ పాయ్ పార్టీ అధ్యక్షులుగా పనిచేయడంతో పాటు, మొదట భారతీయ జనతా పార్టీలో ముగ్గురు ఎంపీలు గెలిపించుకొని నేడు ప్రపంచ దేశాల్లోనే భారతీయ జనతా పార్టీ ప్రథమ స్థానంలో పరిపాలన చేస్తున్న పరిస్థితి ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు దఫాలుగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు ప్రవేశ పెడుతూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. అదేవిధంగా గిరిజన ప్రాంతంలో కూడా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు వెచ్చించిన ఘనత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే అన్నారు. రానున్న 2024 లో సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ జెండా గిరిజన ప్రాంతంలో ఎగరాలని ఎంపీ, ఎమ్మెల్యేలు శత శాతం కైవసం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో పార్టీ నాయకులు గ్రామస్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదే క్రమంలో ప్రతి కార్యకర్త ఇంటా, మండల కేంద్రాల్లో పార్టీ జెండా ఎగరేసి బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కోశాధికారి వసుపరి. శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు ఇండిగా శివ, మండల కార్యదర్శి మాతే లక్ష్మణరావు, గిరిజన మోర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గొర్ల సోమేశ్ , సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాడి కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

పెందుర్తి: దేశ ప్రజలందరి సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అద్వర్యంలోని కేంద్రప్రభుత్వం నిరంతర కృషి చేస్తున్నారని బిజెపి సీనియర్ నాయకుడు ఈర్లే శ్రీరామ మూర్తి, పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు అన్నారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామునాయుడు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేసి జై బిజేపీ అంటూ నినాదాలు చేసారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి పాలన మరింత కాలం కొనసాగుతుందని ధీమావ్యక్తం చేసారు. నరేంద్ర మోడీ నాయకత్వంపై దేశప్రజలంతా ఎంతో విశ్వాసంతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కాళ్ల జగన్మోహన్, అచ్చం నాయుడు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తగరపువలస: భీమిలిలో ఘనంగా భారతీయ జనతా పార్టీ భీమిలి పార్టీ కార్యాలయం వద్ద బిజేపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమిలి అర్బన్ మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీత అధ్యక్షతన, భీమిలి నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ మాజీ ప్రధాని శ్రీ అటల్ బీహార్ వాజ్ పేయి నేతృత్వంలో దేశంలో జాతీయ రహదారులు, పేదవారికి ఇల్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసారని, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, సర్జికల్ స్ట్రైక్, రామ జన్మభూమి సమస్య పరిష్కారం, స్వచ్ఛ భారత్, కిసాన్ సమ్మాన్ నిధి, అయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి అవాస్ యోజన వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని అన్నారు. అటువంటి నేతలను ఇచ్చిన భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలుగా ఉండడం గర్వకారణం అని అన్నారు. పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యకర్త ఇంటిపై మరియు ప్రతి వార్డులో జెండా ఎగురవేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి బూర అశోక్ కుమార్, ఉపాధ్యక్షురాలు పోలుబోతు విజయ, బిజేపి నాయకులు నల్లి సత్యం, డి సూర్య నారాయణ, అవనాపు రమణమ్మ, దొకర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాతవరం : నాతవరం మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఎల్.విక్రమ్ మాట్లాడుతూ మొదటిగా జనసంఘం పేరున ఆవిర్భవించి 1970లో జనతాగా ఆవిర్భవించి, 1980లో అటల్ బిహారీ వాజిపేయి, మనోహర్‌జోషి అధ్వాని ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించిందన్నారు. దేశం మొత్తం ఎన్నికలకు వెళ్లి రెండు ఎంపి సీట్లతో మొదలై ఇప్పుడు 320 ఎంపిలతో దేశంలో అతి పెద్ద జాతీతయ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. దేశ రక్షణ రంగంలో ఎన్నో విజయాలు పొంది ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామిగా ఉండటానికి బిజెపి కృషి ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బి కుమార్‌స్వామి, గవిరెడ్డి త్రినాథ్, వాసిపల్లి భవానిరుషి, పోలుపర్తి సూరిబాబు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలకే కుటుంబ డాక్టర్ విధానం

విశాలాంధ్ర - పరవాడ: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైనవైద్య సేవలను అందించేందుకు ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపీపీ వెంకట పద్మలక్ష్మి, జడ్పీటీసీ పైలా సన్యాసిరాజు అన్నారు. ఈ విధానం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువవుతాయని తెలిపారు. వెన్నెలపాలెం సచివాలయంలో గురువారం కుటుంబ డాక్టర్ విధానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏ ప్రభుత్వం చేపట్టని మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎప్పటిలాగే వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. మీ ఊరిలోనే మీ వద్దకే ఉచిత వైద్య సేవలు ఏర్పాటు చేశారన్నారు. ఈ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెన్నెల అప్పారావు, ఎంపీటీసీ వెన్నెల అరుణ కుమారి, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ లో రెండు ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: భారతదేశంలో అతిపెద్ద ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ దేశవ్యాప్తంగా ఒకే రోజున 50 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ప్రారంభించింది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఈ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ వినియోగదారులకు వాహనాలు, తన సేవలను మరింత అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు, భారతదేశం వ్యాప్తంగా అంతటా ఎక్స్‌పరియన్స్ సెంటర్‌లను ప్రారంభిం చేందుకు ఉత్సాహాన్ని చూపిస్తోంది. సింహాచలం పరిధి గోపాలపట్నంలోని గోపాలపట్నం మెయిన్ రోడ్ గాజువాక చైతన్య నగర్‌లోని చిట్టినాయుడు కాలనీలో రెండు కొత్త ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ప్రారంభించి విశాఖలో డి2సి అడుగు జాడలను విస్తరించామమని కంపెనీ ప్రకటించింది.ఓలా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్షుల్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, "కొనుగోలు ప్రయాణాన్ని మరింత లీనమయ్యేయాక్సెస్ చేయగల అనుభవంగా మార్చేందుకు, మేము దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో మా ఆఫ్లైన్ ఉనికిని దూకుడుగా విస్తరిస్తున్నామని అన్నారు

విశాలాంధ్ర

→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

మూడో వారంలో 2744 టిడ్కో గృహాల ప్రారంభోత్సవం

టీడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ఈనెల మూడో వారంలో అనకాపల్లి మండలం సత్యనారాయణపురంలో గల 2744 టిడ్కో గృహాలకు ప్రారంభోత్సవాలు చేస్తామని టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్ కుమార్ తెలిపారు. అధికారిక పర్యటలో భాగంగా గురువారం సత్యనారాయణపురంలో నిర్మాణములో ఉన్నటువంటి 2744 గృహ సముదాయాలలో నిర్మాణ పనులను టిడ్కో ఇంజనీరింగ్, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పరిశీలించారు.తదుపరి ఇళ్లకు సంబందించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) పనుల పురోగతిని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు, ఏజేన్సీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఇంకనూ పూర్తి చేయవలసిన గృహ సముదాయాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏప్రియల్ మూడవ వారం నాటికి లబ్ధిదారులకు అందించే దిశగా కార్యాచరణ చేపట్టాలని కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారికి అధికారుల ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్టంలో గత మూడు నెలల్లో విజయనగరం ఉమ్మడి తూర్పు గోదావరి ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇప్పటికే ఏభై వేలు గృహాలు అందించడం జరిగిందని తదు పరి ఈ ఏప్రియల్ నుండి జూన్ 2023 వరకు ప్రభు త్వం నిర్దేశించిన విధముగా ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి) ఇన్ఫ్రాస్ట్రక్చర్ (రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందజేస్తామని తెలిపారు. అదే విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో జి వి ఎం సి అధికారులు , టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరెంటెన్డింగ్ ఇంజనీర్ .డి.శ్రీ.నరసింహ మూర్తి గారు, జోనల్ కమీషనర్ వెంకటరమణ,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీమతి.ఉమా మహేశ్వరి గారు, జి వి ఎం సి యూ సి డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-హుకుంపేట: ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రజలకు మెరుగై న వైద్య సేవలను అందిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. గురువారం మండలం లో గల సూకు రు గ్రామ సచివాలయం వద్ద ఫ్యామి లీ ఫిజిషియన్ విధానాన్ని అరుకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇద్దరు వైద్యులు ఉన్నారని చెప్పారు. ఒక డాక్టరు సచివాలయం పరిధిలో వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు.సచి వాలయం పరిధిలో నెలకు రెండు వైద్య శిబిరాలు నిర్వహిస్తారని అన్నారు. బిపి, షుగర్ ఇతర కమ్యూనికబుల్ డిసీజెస్ తో బాధ పడుతున్న రోగులకు రెగ్యులర్ చెకప్ చేస్తారని అన్నారు. గర్భిణు లు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. జిల్లా కు 34 అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. చిన్నపిల్లలకు ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు నాటు వైద్యులను ఆశ్రయిస్తే ప్రాణ నష్టం ఉంటుందన్నారు.పి.హెచ్.సిల లో 90 శాతం ఖాళీలను భర్తీ చేసామన్నారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు నుండి 10 బెడ్సు అందుబాటులో ఉన్నాయని గర్భవతులు ప్రసవ సమయానికి రెండు వారాలు ముందుగా ఆసుపత్రిలో చేరాలని సూచించారు. ప్రసవం సమయానికి ఆసుపత్రికి రావడం వలన సమస్యలు వస్తున్నా యని అన్నారు. ఆశ కార్యకర్తలు, ఎ ఎన్ ఎంలు,ఎం ఎల్ హెచ్ పిలు, ఫ్యామిలీ డాక్టరు విధానంపై ప్రజలను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. పాడేరు జిల్లా కేంద్రంలో మెడి కల్ కళాశాల నిర్మాణం పను లు వేగంగా జరుగుతున్నాయని, వైద్య నిపుణులు అందుబాటులోకి వస్తాం న్నారు. గర్భవతులకు దగ్గరుండి వైద్య పరీక్షలు చేయించారు. మెడికల్ రికార్డులను పరిశీలించారు. అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గు ణ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమం త్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్యరం గానికి పెద్దపీట వేస్తున్నారని అన్నా రు. వైద్య ఆరోగ్య సేవలకు అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని చెప్పా రు. ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రూ.500 కోట్ల వ్యయంతో పాడేరులో మెడికల్ కళా శాల నిర్మిస్తున్నారని అన్నారు.ఫ్యా మిలీ ఫిజిషియన్ విధానం ద్వారా ఇంటింటికి వైద్య సేవలు అందుతు న్నాయన్నారు. మంచానికి పరిమిత మైన వృద్ధులకు, వికలాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడేవా రికి ఇంటికి వెళ్లి వైద్యం అందిస్తారని చెప్పారు.గిరిజనుల మనస్సు దోచు కున్న కలెక్టర్ అల్లూరి సీతారా మ రాజు జిల్లాకు మొట్టమొదటి కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గిరిజనుల మనస్సు దోచుకున్నారన్నారు. గిరిజన సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎల్లవేళలా జిల్లా ప్రజలకు అందుబాటు చేస్తున్నారన్నారు. ఉంటు గిరిజనాభివృద్ధికి, విద్య, వైద్యాభివృద్ధికి కృషి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డిటిసి ఓ డా. టి.విశ్వేశ్వరనాయుడు, ఎంపిపి కూడ రాజబాబు, జెడిపిటిసి రేగం మత్స్యలింగం, సూకూరు సర్పంచ్ ధనసాన సత్యవతి, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్రమణి దేవి, ఆర్ఐ రంగారావు, ఎన్.ఆర్.ఇ.జి.ఏ ఏపీవో మూర్తి, హుకుంపేట సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ, 104 జిల్లా మేనేజర్ ఎన్.మురళి, వైద్యాధికారి మోహన్ సాయి రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చాపరాతి పాలెం హత్య కేసు నిందితుడు అరెస్ట్

రిమాండ్ కు తరలింపు



విశాలాంధ్ర-చింతపల్లి : జికే వీధి మండలం పెదవలస పంచాయతీ చాపరాతిపాలెం గ్రామంలో ఈ నెల 3న చోటు చేసుకున్న హత్య కేసును జికే వీధి పోలీసులు రెండు రోజులలోనే చేదించారు. గురువారం చింతపల్లి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో స్థానిక అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాపరాతిపాలెం హత్య కేసు వివరాలను ఆయన వెల్లడించారు. అదనపు ఎస్పీ అందించిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హమీర్పూర్ జిల్లా కు చెందిన మేస్త్రి రామ్ భరత్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్లో ఎయిర్టెల్ టవర్ల నిర్మాణ కొరకు ఈ ఏడాది ఫిబ్రవరిలో 11 మందితో కూడిన బృందం మన్య ప్రాంతానికి రావడం జరిగింది అన్నారు. టవర్ల నిర్మాణ పనుల్లో భాగంగా ముందుగా కొయ్యూరు మండలం చింతవానిపాలెం, బాలరేవుల వద్ద పనులు ముగించుకొని గత నెల 26న జీకే మండలం పెదవలస పంచాయతీ చాపరాతి పాలెం చేరుకున్నారన్నారు. ఈ బృందంలోని జలోఖర్ గ్రామానికి చెందిన రూపేష్ కుమార్ (19), ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, హమీర్పూర్ జిల్లా హారేత గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ ల మధ్య రెండు వేల రూపాయల నగదు పై తగవులు పడుతున్నారని, ఈ క్రమంలో 2000 రూపాయలు తీసానని తనను అనుమానిస్తూ, అవమానిస్తున్నాడన్న కోపంతో రూపేష్ కుమార్, సంతోష్ కుమార్ పై కక్ష పెంచుకుని ఈ నెల 3న అర్ధరాత్రి రెండు గంటల సమయంలో రూపేష్ కుమార్ వరుసకు అన్న అయిన సంతోష్ కుమార్ ను గొడ్డలితో అతికిరాతకంగా హతమార్చిన సంఘటన పాఠకులకు తెలిసిందే అన్నారు. ఈ కేసును సీరియస్ గా పరిగణించిన అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జికే విధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, జి.కె.వీధి సబ్ ఇన్స్పెక్టర్ కే.అప్పలసూరి లు కేసును సవాలుగా తీసుకుని ముమ్మరంగా ధర్యాప్తు చేసి పెదవలస చాపరాతిపాలెం గ్రామాల మధ్య హనుమాన్ జంక్షన్ వద్ద ఏపీఎస్పీ పార్టీతో కలిసి ముద్దాయి రూపేష్ కుమార్ ని చాకచక్యంగా అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం చింతపల్లి కోర్టు కు తరలిస్తున్నామని అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి సీఐ అశోక్ కుమార్, ఎస్సై అప్పలసూరి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం

విశాలాంధ్ర-ఆనందపురం: ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మార్కెట్ ఫ్లైఓవర్ నందు హెల్మెట్ లేని వాహనదారులుకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ ధరించడం వలన ఏదైనా రోడ్ ప్రమాదం జరిగితే ప్రాణాలును కాపాడుకోవచ్చుఅని, హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని, గత సంవత్సరం హెల్మెట్ లేకపోవడం వలన 147 మంది ద్విచక్ర వాహన దారులు చనిపోయారని, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అందు వలన ద్విచక్ర వాహన దారులు అందరూ హెల్మెట్ ను విధిగా ధరించి, ట్రాఫిక్ రూల్స్ పాటించి తమ ప్రాణాలును కాపాడుకోవాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించడం అందరి బాధ్యత అని, ట్రాఫిక్ పోలీసులు ద్విచక్ర వాహనదారులుకు ఫ్లకార్డులు ద్వారా అనందపురం ట్రాఫిక్ ఎస్సై రఘురాం, ఏఎస్ఐ తారకేశ్వరరావు అవగాహన కల్పించారు.

ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర-కూనవరం: కూనవరం లో వందల ఏ చరిత్ర కలిగిన ప్రాథమిక వైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గురువారం పునః ప్రారంభించారు. మండల కేంద్రమైన కూనవరం టేకులబోరు గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ నిత్యం వైద్య సేవలు అందించిన ఈ ఆస్పత్రి గత మూడేళ్లుగా మూతపడి ఉండగా ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంతబాబు చొరవతో మళ్లీ పున ప్రారంభించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుజ్జ విజయ ఎంపీపీ పాయం రంగమ్మ బిసి సెల్ రాష్ట్ర నాయకులు ఆవుల మరియదాసు ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి ఇంటి పూర్ణయ్య నోముల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు నూతన పంపు స్టోరేజ్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-సీలేరు: జికేవీధి మండలం దుప్పులవాడ గ్రామంలో సీలేరు నూతన వంపు స్టోరేజ్ నిర్వాసితులు 20 బాధిత గ్రామాల ప్రజలు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకుని ప్రతీ గ్రామం నుండి ఇద్దరు చొప్పున ఉద్యోగ సాధన కమిటీ పేరిట నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్య సలహాదారుగా కోడా ఆనంద్, గౌరవ అధ్యక్షులుగా అంపురంగి బుజ్జిబాబు, సుంకరి విష్ణుమూర్తి, పోతురాజు గోవిందరాజును ఎన్నుకున్నారు. కార్యవర్గ కమిటీ అధ్యక్షుడిగా గొర్లె గణేశ్వరరాజు, కార్యదర్శిగా చిట్టపులి గోపాల్, కోశాధికారిగా కిముదు, మోహన్బాబు, వైస్ ఉపాధ్యక్షుడిగా కేలేబు శ్రీను, సహ కార్యదర్శిగా కవర్ల భగవాన్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్గా కొర్ర రాంబాబు, పొత్తూరి రాంబాబు, దుమంతి దారఈశ్వర్రావు, జంగం శేఖర్, గొల్లోరి గురు, జరంగి దేవేంద్ర, కిల్లో మనోజ్, బత్తుల మార్క్ బాకురి కోటేశ్వరరావు మొదలగు వారితో మొత్తం 50 మందిని ఆదివాసి ఉద్యోగ సాధన కమిటీగా ఎన్నుకున్నారు. మైదాన ప్రాంతం నుండి వ్యాపార వరంగా వలస వచ్చి సీలేరులో నివాసం ఉంటూ ఆర్థిక, సామాజిక, రాజకీయ బలం కలిగిన గిరిజనేతరులు ఒక ముఠాగా ఏర్పడి నిర్వాసితులు పేరిట హడావుడి చేయడం తగదని బతుకు తెరువు కోసం సీలేరుకు వలస వచ్చారు తప్పితే వారు నిర్వాసితులు కారని ప్రతి ఒక్కరికీ మైదన ప్రాంతంలో సొంత ఇల్లు, సొంత అస్థి ఉండి సీలేరు ప్రాజెక్ట్ నిర్వాసితులుగా ప్రకటించుకోవడం హాస్యాస్పందంగా ఉందని వారన్నారు. ఇప్పుడున్న జెన్కో ప్రాజెక్ట్లో చుట్టు ప్రక్కల గిరిజనులకు అమాయకులు చేసి అన్ని రకాల లబ్ధిపొందుతూ మరలా నూతన ప్రాజెక్ట్లో కూడా మైదాన ప్రాంతం నుండి వలస రాజ్యం పెంచాలని చూస్తున్న గిరిజనేతరులపై గిరిజన సంఘాలు అన్ని తీవ్రంగా ప్రతిఘటించాలి లేకుంటే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కమిటి తీర్మానించింది. ఈ కార్యక్రమంలో మూడు పంచాయతీల నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

గణితం ఉపాధ్యాయుడిని నియమించాలి

విశాలాంధ్ర-మాకవరపాలెం: మండలంలోని పిపి.అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాలలో గత మూడు నెలలుగా గణితం ఉపాధ్యాయుడు లేకపోవడంతో సిలబస్ పూర్తి కావడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో 6, 7, 8 తరగతుల్లో సుమారు 70 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే ఇక్కడ అంతా సైన్సు ఉపాధ్యాయులే కావడంతో లెక్కల సిలబస్ నేటికీ పూర్తి కాలేదు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో తమ పిల్లల పరిస్థితి ఏమిటని వారి వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గణిత ఉపాధ్యాయుడిని వెంటనే నియమించాలని వారు కోరుతున్నారు.

పరారీలో ఉన్న గంజాయి ముద్దాయిని పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలో శ్రీరామపురం జంక్షన్ వద్ద గత ఏడాది జూన్ 1న బొలోర మరియు రెండు ద్విచక్రవాహనాలతో 556 కేజీల గంజాయి తరలిస్తున్న ఇద్దరు ముద్దాయిలను పట్టుకోవటం జరిగింది.ఈ కేసులో పరారీలో ఉన్న సిదరి బాలకృష్ణ(31)సం గురువారం దేవరాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పట్టుకున్నారు.ఈ ముద్దాయి దేవరాపల్లి పోలీసు స్టేషన్లో కేసు నెం 125/2022ఎన్డీపీఎస్ ఐదవ ముద్దాయి కావడంతో స్థానిక పోలీసులు చాకచక్యంగా పట్టుకొని రిమాండ్ నిమిత్తం చోడవరం కోర్టుకు తరలించారు.

జేఎన్టీయూ కె రూపొందించిన బైక్ అంబులెన్స్

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : మారుమూల ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు వైద్యం కోసం ఆసుపత్రికి తరలించాలంటే ఎన్నో ఏళ్లుగా గిరిజనులు డోలిమోతలతో ఇబ్బందులు పడుతున్నారు. డోలిమోతకు విముక్తి కలిగించడానికి తక్షణం వైద్యం అందించడం కోసం కాకినాడ జేఎన్టీయూకే వారు రూపొందించని బైక్ అంబులెన్స్ ట్రయల్ రన్ కోసం గురువారం ఐ టి డి ఏ పి ఓ ఆధ్వర్యంలో బైక్ అంబులెన్స్ పనితీరు తెలుసుకోవడం కోసం రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనూరే మారేడుమిల్లి మండలం కాకూరు ఎల్లివాడ గ్రామాలలో ట్రైలర్ చేయించారు. అలాగే మారేడుమిల్లి పీహెచ్సీ పరిధిలో ఉన్న ఫీడర్ అంబులెన్స్ పనితీరును పరిశీలించి ఎక్విప్మెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో సూరజ్ గ నోరే రంపచోడవరం అండ్ హెచ్ ఓ అనూష కాకినాడకు చెందిన ఆర్టీఏ కోఆర్డినేటర్ దొర సత్తిబాబు ఈఎంటి రమణ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం జి.వెంకటాపురం గ్రామంలో ఇంటింటికి తాగునీటిని అందతించేందుకు జల్జీవన్ మిషన్ పథకం పనులను గురువారం ఎంపిపి రుత్తల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, నాయుకులు పెట్ల భద్రాచలం అధికారులు పాల్గొన్నారు.

24 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-సీలేరు: 24 కేజీల గంజాయిని తరలిస్తూ ఒక బీటెక్ విద్యార్థిని అరెస్టు చేసినట్లు సీలేరు ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సీలేరు రామాలయం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా బీటెక్ చదువుకున్న ముదిగొండ సాయి సురేంద్ర అనే యువకుడు గంజాయి తరలిస్తు పట్టుబడ్డారన్నారు. దీంతో అతని వద్ద 24 కేజీలు గంజాయి స్వాదీనం చేసుకొని రూ.900 నగదు, ఒక సెల్ ఫోన్ను సీజ్ చేశామన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ సీలేరు పోలీస్స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరైనా ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడినట్లయితే పర్యావసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

పోలీస్ అథ్లెటిక్ మీట్ లో ఇద్దరు కానిస్టేబుళ్లకు పతాకాలు..

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: 71వ ఆలిండియా పోలీసు అథ్లెటిక్స్ క్లస్టర్ మీట్ లో ఖో-ఖో విభాగం లో కాంస్య పతకం సాధించిన రాష్ట్ర పోలీస్ ఖో-ఖో టీంలో సభ్యులుగా వైజాగ్ సిటీ పోలీసులకు అవకాశం దక్కడం అభినందనీయమని నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఆనందం వ్యక్తం చేశారు. గురువారం కాంస్య పతకం సాధించిన ఇద్దరు కానిస్టేబుళ్లను ప్రత్యేకంగా అభినందించారు. మార్చి 21 నుండి 25 వరకు ఇటీవల ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన 71వ అఖిల భారత పోలీసు అథ్లెటిక్స్ క్లస్టర్ మీట్ 2022-2023 జరిగిన విషయం విధితమే, జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ఖో-ఖో జట్టు కాంస్య పతకం సాధించగా, సదరు ఖోఖో జట్టులోని సభ్యులైన వైజాగ్ సిటీ ఆర్మడు రిజర్వ్ కానిస్టేబుల్స్ ను సీపీ వారి కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీపీ సిహెచ్. శ్రీకాంత్ , మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో మార్చి 21 నుండి 25 వరకు జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసు జట్లు వివిధ క్రీడాంశాల్లో పాల్గొని, తమ సత్తా చాటారన్నారు. 15మంది సభ్యులుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు జట్టు ఖోఖో విభాగంలో జాతీయస్థాయిలో కాంస్య పతకం సాధించగా, ఆ జట్టులో నగరంలో పోలీసుశాఖకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్ళు జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి, తమ క్రీడా ప్రతిభను చాటారన్నారు.

ఘనంగా బీజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-చింతూరు: చింతూరులో గురువారం భారతీయ జనతా పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల కార్యదర్శి డివిఎస్ ఎన్ రమణారెడ్డి (చిట్టిబాబు) ఇంటిపై భారత జనతా పార్టీ జెండానీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ బిజెపి కార్యకర్తలు తమ ఇళ్లపై పార్టీ జెండాను ఎగురవేశారు.

ఎమ్మెల్యే ధనలక్ష్మి ని అడ్డుకున్న ఆదివాసీ నాయకులు

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గురువారం మండల పర్యటనకు రాగా రేకపల్లి జంక్షన్ ప్రధాన రహదారిపై గిరిజన సంఘం ఆదివాసీ నాయకులు ఎం ఎల్ ఏ ని అడ్డుకొని నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. తక్షణమే 52జీఓ నీ రద్దు చేయాలని ఎస్ టి జాబితా లో బోయ వాల్మీకిబెంతులను కలపొద్దు అని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే వారికి సర్ది చెప్తూ ఈ విషయంపై ఏడుగురు ఎమ్మెల్యే లతో చర్చించామని నా వంతుగా నేను పోరాడుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఈ విషయం ఆయన దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే అన్నారు సుమారు ఒక గంట పాటు గిరిజన సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు టిడిపి నాయకులు ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్ తాకి మతిస్థిమితం లేనిబాలుడు మృతి

విశాలాంధ్ర-కూనవరం: మండలంలోని రేగులపాడు గ్రామంలో అదే గ్రామానికి చెందిన బొగ్గ మధు 16 అనే మతిస్థిమితం లేని బాలుడు గురువారం ట్రాన్స్ఫార్మర్ పైకి ఎక్కి విద్యుదఘాతంతో దుర్మరణం పాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎలాంటి కంచె లేకపోవడం వలన గతంలో కూడా అక్కడ పశువులు మృతి చెందాయని, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఈ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటుచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గోల్డ్ మెడలిస్టీకి దివిస్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలో వెల్లింకి గ్రామ పంచాయతీ లో స్కేటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన ఏషియన్ గేమ్స్ కి ఎంపికైన విద్యార్థి గొలగాని దినేష్ కు రెండు లక్షల 25000 చెక్కును, దివిస్ సంస్థ సౌజన్యంతో దినేష్ కు భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఏషియన్ గేమ్స్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి విశాఖ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థిని ఆశీర్వదించారు.

ఘనంగా జాన్ వెస్లీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ జన్మదిన వేడుకలు నగరంలోని పలు వార్డులలో ఘనంగా నిర్వహించారు. 27వ వార్డులో వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రేస్ వింగ్ చైల్డ్ కేర్ సెంటర్ లో పిల్లలకు అల్పాహారం పంపిణీ, అనంతరం ఏర్పాటు చేసిన సభలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. 38వ వార్డు వన్ టౌన్ ఏరియాలో గల విక్టోరియా గవర్నమెంట్ మహిళ హాస్పిటల్ (గోషా హాస్పిటల్) లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ సెక్రటరీ వల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలింతలకు పండ్లు, డ్రింక్స్ పంపిణీ చేశారు. 35వ వార్డు వైసిపి అధ్యక్షుడు ఆలుపాన కనక రెడ్డి ఆధ్వర్యంలో పాపా హెూమ్ లో వీధి బాలలకు మధ్యాహ్న భోజనాలు అందజేశారు. 33వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు రండి గోపాలకృష్ణ, సిటీ సెక్రటరీ బొడ్డేటి ప్రసాదు, క్లస్టర్ ఇంచార్జ్ నీలకంఠం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. 31 వ వార్డులో దాబా గార్డెన్స్ దగ్గర గల ప్రేమ సమాజంలో వార్డు అధ్యక్షుడు రంది గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులకు ప్రేమ సమాజంలోని పిల్లలకు రాత్రి భోజనం ఏర్పాటు చేశారు.

సమస్యల పరిస్కారానికి మోకాళ్లపై నిరసన

విశాలాంధ్ర-అచ్యుతాపురం: రుసిల్ డెకార్ పరిశ్రమలో భుములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు పరిస్కారం చేయాలని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. పరిశ్రమలో లోడింగ్ అన్లోడింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ముఠా కార్మికులకు, స్థానిక ఎమ్ఎల్ఏ పరిశ్రమ యాజమాన్యం కుమ్మక్కై ఉపాధి కోల్పోయేవిధంగా కార్మికుల పొట్టకొడుతున్నారని సిటూ నాయకులు అన్నారు. ముఠా కార్మికుల సమస్యలు వెంటనే పరిస్కారం కాకుంటే భారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గొర్లి సత్తిబాబు, సూరి బాబు, సత్యనారాయణ, కిశోర్ అధిక సంఖ్యలో ముఠా కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సిజిఆర్ఎఫ్ సదస్సులు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి బి.సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం (జోన్-3 డివిజన్, తేది 10.04.2023), శ్రీకాకుళం (టెక్కలి డివిజన్ లోని పలాస సబ్ డివిజన్, తేది 13.04.2023), విజయనగరం (విజయనగరం డివిజన్ లోని గజపతినగరం సబ్ డివిజన్, తేది 18.04.2023), రాజమహేంద్రవరం (కోరుకొండ సబ్ డివిజన్, తేది 27.04.2023), ఏలూరు (నిడదవోలు డివిజన్ లోని గోపాలపురం సబ్ డివిజన్, తేది 28.04.2023) కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే సదస్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను చైర్ పర్సన్, సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చన్నారు. అంతేకాకుండా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈసదస్సుల్లో చైర్ పర్సన్ బి.సత్యనారాయణతో పాటు సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.హరిబాబు, పి.శ్రీనివాస్, డా. రాయసం సురేంద్రకుమార్ పాల్గొంటారు.

పజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం ధ్యేయం

ఎలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

విశాలాంధ్ర-రాంబిల్లి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎలమంచిలి ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తిరాజు (కన్నబాబు) అన్నారు.గురు వారం ఆయన మండలంలోని వై.లోవ గ్రామంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్తూ సమస్యలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం ఆ కుటుంబానికి అందించిన లబ్ధిని తెలియజేశారు.ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీల కతీతంగా అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు.నిరుపేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలనను ప్రజలు మరింతగా ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ నాగరాజు,వైస్ ఎంపీపీ కె.నర్సింహరావు, మండల కన్వీనర్ కిషోర్, మాజీ కన్వినర్ శ్రీను బాబు, సచివాలయం మండల కన్వినర్ రామకృష్ణ, తహశీల్దార్ ఎ.బాగ్యవతి,ఎంపీడివో కొండలరావు, స్థానిక సర్పంచ్ నారాయణరావు, పలు శాఖల అధికారులు,సర్పంచ్లుఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

సిజెఎం పన్ను బకాయిలో సిఫారసు ఎవరిది?

విశాలాంధ్ర-తగరపువలస: భీమునిపట్నం జోనల్ ఆఫీస్ పరిధిలో రికార్డు స్థాయిలో ఆస్తివన్ను బకాయిలు వసూలు చేసాం అని చెప్తున్న కార్పొరేషన్ అధికారులు మరి చిట్టివలస జూట్ మిల్ వారు సుమారు 22 కోట్ల రూపాయలు బకాయి ఉన్నప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకో కుండా మిమ్మల్ని నిరోధిస్తున్నది ఎవరో బహిరంగంగా తెలపాలని చిట్టివలస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ డిమాండ్ చేశారు.. జోనల్ ఆఫీస్ పరిధిలో ఆస్తి పన్ను బకాయిదారు ల్లో ప్రథమ స్థానంలో ఉన్న %జజీవీ% వారి జోలికి ఎందుకు పోవడం లేదు. సామాన్యులు చిన్న మొత్తంలో బాకీ పడితే వారి ఇండ్లు లేదా దుకాణాలు వద్ద సచివాలయ సిబ్బంది, కార్పొరేషన్ సిబ్బంది వారిని రోడ్డుపై నిల్చోబెట్టి నానా హడావిడి చేస్తారు. అతిపెద్ద ఆస్తి వన్ను బకాయి దారుగా అవార్డు అందుకోదగిన వారి పట్ల ఉదాసీనత చూపడానికి కారణం ఏమిటీ అని ఆయన ప్రశ్నించారు. లోటు బడ్జెట్ తో ఉన్న మన ఖజానాకు సమ్మరీ ట్రైల్ కేసు(ఎస్టీసీ) కింద 45 రోజుల్లో కోర్టు అనుమతితో ఆస్తిజప్తుకు వెళ్లగలిగే మీరు వారి బకాయి వసూలుకు ప్రయత్నించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.జూట్ మిల్ వారు అమ్ముకునే ఆస్తులకు ఎన్ ఓ సి ఇచ్చి, వారు వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు ఎలా ఇస్తున్నారు. ప్రస్తుతం సి జె యమ్అమ్మిన స్థలంలో జీవీఎంసీ అనుమతితో వేస్తున్న లేఔట్ స్థలానికి పన్ను బకాయి ఉండి కూడా అనుమతులు ఇచ్చారంటే తెర వెనక ఉన్న పెద్ద నేత ఎవరో అందరికి తెలుస్తుంది. నేతల ఒత్తిళ్లకు తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చినట్లయితే తరువాత జరిగే పరిణామాలకు ఇబ్బంది పడేది అధికారులే అన్న విషయాన్ని గమనించుకోవాలని ఆయన హితవు పలికారు.

మావోలు హతమార్చిన గిరిజన కుటుంబాలను ఎవరు ఆదుకుంటారు?

రంబో మృతదేహాన్ని సందర్శించి ఆర్థిక సాయం చేసిన ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్

విశాలాంధ్ర-చింతపల్లి: మావోయిస్టులు ఏజెన్సీ వ్యాప్తంగా వివిధ నెపాలతో గిరిజనులను హతమార్చడంతో వీధిన పడిన కుటుంబాలను ఎవరు ఆదుకుంటారని చింతపల్లి ఏఎస్ పి ప్రతాప్ శివకిషోర్ అన్నారు. 2019 లో మండలంలోని వీరవరం గ్రామానికి చెందిన గెమ్మెలి భాస్కరరావు ను నిషేధిత మావోయిస్టులు హతమార్చారు. దీంతో వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో వ్యవసాయ భూముల్ని, ఇతర ఆస్తుల్ని విడిచి కట్టుబట్టలతో చింతపల్లిలో తల దాచుకున్నారు. అప్పటినుండి అడపా దడపా పోలీసులు ఆ కుటుంబాలను ఆదుకుంటూ వస్తున్నారు. తాజాగా బుధవారం రాత్రి భాస్కరరావు భార్య రంభో అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా హాజరైన ఏ ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ రంబో మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి పోలీస్ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ వ్యాప్తంగా సుమారు 34 మంది గిరిజనులను వివిధ నెపాలతో మావోయిస్టులు హతమార్చారన్నారు. ప్రస్తుతం వారి కుటుంబాలు ఆయా గ్రామాలు వదిలి పెట్టి ఇతర ప్రాంతాల్లో తలదాచుకుంటున్నారన్నారు. ధైర్యం చేసి గ్రామానికి వెళ్లిన ఇద్దరు అమాయక గిరిజనులను సైతం మావోయిస్టులు మట్టుపెట్టారని ఆయన గుర్తు చేశారు. మావోయిస్టులు జనజీవన స్రవంతి లో కలిసి గిరిజనుల గొంతుకగా పనిచేసే మన్యప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జికె వీధి సి ఐ అశోక్ కుమార్,ఎస్ ఐ అప్పలసూరి, అన్నవరం ఎస్ ఐ సాయికుమార్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్యాయం చేస్తున్న ఎమ్మెల్యేలు



విశాలాంధ్ర-జికెవీధి: అసెంబ్లీలో వైసిపి జగన్ ప్రభుత్వం బోయ వాల్మీకులను చేరుస్తూ తీర్మానం జరిగితే దీనికి మద్దతు పలికిన, గిరిజన ఎమ్మెల్యేలు గిరిజనులను అన్యాయం చేసిన వారవుతారని దారకొండ ఆదివాసి జేఏసి నాయకులు జగన్, కోటి, కృష్ణ, సుందరరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలమైన బోయ వాల్మీకులను ఎస్టీలో చేరిస్తే గిరిజన సమాజంలో అన్ని రకాలుగా నష్టపోతుందన్నారు. తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకొని, జీవో 52ను రద్దు చేయాలన్నారు.